


నిష్పాక్షికమైన వార్తల నిజరూపం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక





ఆదివారం 29-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 02 రూ॥ 6.00







# సమర్థ నాయకుడిగా నిరూపించుకున్న బండి సంజయ్!








- ఆయన నాయకత్వం వుంటే రెట్టింపు వార్డుల్లో విజయం సాధ్యమయ్యేది!
- ప్రత్యర్థికి బలం వున్న ప్రాంతాల్లో కూడా ఓట్లు రాబట్టే సామర్థ్యం
- హిందూత్వను బలంగా ముందుకు తీసుకెళ్లగలిగిన నేత
- కాంగ్రెస్ వైఫల్యాలను గట్టిగా నిలదీసిన నేత
- ప్రత్యర్థులు కూడా ఆయన సామర్థ్యాన్ని అంగీకరించక తప్పదు
- కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీని మలచే చాతుర్యం
- రేవంత్ దూకుడుకు సరైన సమాధానం బండి సంజయ్

- కాంగ్రెస్ స్పీడును నిరోధించగల దిట్ట
- రాష్ట్ర బీజేపీకి దిక్సూచి కాగల సమర్థత బండి సంజయ్ సొంతం



## రేవంత్‌ను ఢీకొట్టే సత్తా ఒక్క బండి సంజయ్‌కి మాత్రమే సొంతం

హైదరాబాద్, నేటిధాత్రి:

ప్రస్తుతం కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా పనిచేస్తున్న బండి సంజయ్‌కుమార్ 1971, జులై11న జన్మించారు. తండ్రి నర్సయ్య, తల్లి శకుంతల. ఆయన తన సెకండరీ విద్యను 1986లో కరీంనగర్‌లోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో పూర్తిచేశారు. తన 12వ ఏటనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో చేరి కార్యకర్తగా పనిచేశారు. తర్వాత ఆయన అఖిల భారత విద్యార్థి పరిషత్ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. ఆవిధంగా ఆయన కరీంనగర్ పట్టణ అధ్యక్షుడిగా త ర్వాత రాష్ట్ర కార్యనిర్వాహక మండలిలో సభ్యుడిగా కొనసాగారు. అంతేకాదు పట్టణ కార్యదర్శి, అధ్యక్షుడు, కేరళకు జాతీయ కార్యదర్శిగా, తమిళనాడు ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. 1996లో బీజేపీ వరిష్టనేత ఎల్.కె.అద్వాని నిర్వహించిన "సూరత్ రథయాత్ర" సందర్భంగా 35 రోజులపాటు దేశవ్యాప్తంగా పర్యటించారు.

2005లో బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ 48వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. అప్పటినుంచి 2019 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచే వరకు కార్పొరేటర్‌గా కొనసాగారు. అయితే 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ స్థానానికి ఎమ్మెల్యేగా పోటీచేసినా బీఆర్ఎస్ నాయకుడు గంగుల కమలాకర్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2025లో రాజన్న సిరిసిల్లా, గంభీరావుపేటలో ఐదుగురు రైతులు మానేరు వరదల్లో చిక్కుకున్నప్పుడు, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో మాట్లాడి హెలికాప్టర్లను తెప్పించి వారిని రక్షించడంలో కీలక పాత్ర పోషించారు. 2023 ఏప్రిల్ నెలలో బండి సంజయ్‌పై పదోతరగతి ప్రశ్నా పత్రాల లీకేజ్ కేసు పెట్టి పోలీసులు జైలుకు తరలించారు.అయితే ఈ కేసులో ఆయనకు ఎటువంటి ప్రమేయం లేదంటూ 2025 నవంబర్‌లో తెలంగాణ హైకోర్టు తీర్పు చెప్పింది.

2019 నుంచి కరీంనగర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2020 మార్చి 11 నుంచి 2023 జులై 4వరకు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. బీబీనగర్ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఏఐఐఎం) బోర్డు మెంబర్‌గా వున్నారు. 2023, మార్చి 29న బీజేపీ అధిష్టానం ఆయన్ను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించింది.

ప్రస్తుతం తెలంగాణలో బీజేపీ ఫైర్‌బ్రాండ్ నాయకుడెవరని ఎవరైనా ప్రశ్నిస్తే వెంటనే వచ్చే సమాధానం బండిసంజయ్ అని! ప్రత్యర్థులపై సంచలనాత్మక ఆరోపణలతో గుక్కతిప్పుకోనియకుండా చేసే సామర్థ్యం ఆయన సొంతం. ప్రత్యర్థులు బలంగా వున్న ప్రాంతాల్లోకి చొచ్చుకొని పోయి మరీ ఓటర్లను తనవైపు తిప్పుకోగలిగే సమర్థ నాయకుడు. ప్రస్తుత కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లోఏఐఎంఐఎంకు గట్టి పట్టున్న ప్రాంతంగా పేరుపొందిన కాశ్మీర్‌గడ్డను బీజేపీ ఖాతాలో వేసిన ఘనత బండి సంజయ్‌దే! ఆర్ఎస్ఎస్/బీజేపీ కార్యకర్తగా తన కెరీర్‌ను ప్రారంభించిన బండి సంజయ్ మూడుసార్లు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ముఖ్యంగా ఆర్ఎస్/బీజేపీ నేపథ్యం కార్యకర్తల సమీకరణతో పాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను దీటుగా ఎదుర్కొని మట్టి కరిపించే రీతిలో వారిని ముందుకు నడిపించిన ఘనత బండి సంజయ్‌కే దక్కుతుంది. కరీంనగర్ కార్పొరేషన్‌లో 66 స్థానాల్లో 30 స్థానాలు బీజేపీ కైవసమయ్యాయంటే అది బండిసంజయ్ ఘనతనే. అంతేకాదు ఇండిపెండెంట్ల సహాయంతో మెజారిటీ సాధించి కరీంనగర్ కార్పొరేషన్ పై మొట్టమొదటిసారి కాషాయ జెండాను ఎగురవేయించిన నాయకత్వ పటిమ కూడా బండి సంజయ్‌దే!

నిజానికి బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా వున్నప్పుడు, అంతకుముందు 7%గా వున్న పార్టీ ఓటు షేర్‌ను ఏకంగా 33%కు పెంచగలగడం ఆయనలోని నాయకత్వ పటిమకు నిదర్శ నం. బండి సంజయ్ నాయకత్వశైలి మిగిలిన నాయకులకు భిన్నం. ప్రజలను ఆకట్టుకునే స్థా యి దూకుడు ప్రసంగాలు, మొదటినుంచి పార్టీని నమ్ముకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం ఆయన ప్రధానంగా అనుసరించే వ్యూహం. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో దాదాపు 80% టిక్కెట్లు ఎప్పటినుంచో పార్టీలో పనిచేస్తున్నవారికే దక్కడానికి ప్రధాన కారణం బండి సంజయ్ చొరవే!

బండి సంజయ్ తర్వాత రాష్ట్రానికి పార్టీ అధ్యక్షులుగా జి. కిషన్‌రెడ్డి వ్యవహరించగా ప్రస్తుతం ఎన్. రామచంద్రరావు కొనసాగుతున్నారు. నిజానికి బండి సంజయ్‌ను పార్టీ అధ్యక్ష స్థానం నుంచి తప్పించడం అధిష్టానం చేసిన చారిత్రక తప్పిదంగా పరిగణిస్తున్నారు. ఆయన దూకుడు శైలి పార్టీని ఒకరకంగా పరుగులు పెట్టించిందనే చెప్పాలి. ఆయన మార్గదర్శకత్వంలో ప్రస్తుత పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు పనిచేయ డంతో కరీంనగర్‌లో మొట్టమొదటిసారి 30 డివిజన్లలో పార్టీ అభ్యర్థులు గెలుపు సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన పార్టీ అధ్యక్షుడి గా వున్నట్లయితే, పార్టీ పరిస్థితి మరోలా వుండేదన్న భావన అంతర్గతంగా చాలామంది నాయకుల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయం. అప్పట్లో బీజేపీలో వున్న సినీతార విజయశాంతి ఒక సందర్భంలో మాట్లాడుతూ బీఆర్ఎస్‌తో కుదిరిన రహస్య ఒప్పందం మేరకే బండి సంజ య్‌ను పార్టీ అధ్యక్ష పదవిని తప్పించారని ఆరోపించడం అప్పట్లో సంచలనం సృష్టించింది. అధికార బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారినందుకే ఈ పనిచేశారన్నది ఆమె మాటల్లోని అంతరార్థమని భావించాలి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూకుడు వ్యవహారశైలిని అడ్డుకోవాలంటే ఫైర్ బ్రాండ్ బండి సంజ య్ మాత్రమే సరైన నాయకుడన్న అభిప్రాయం వుంది. గతంలో "ప్రజా సంగ్రామ యాత్ర" పేరుతో బండి సంజయ్ నిర్వహించిన పాదయాత్ర అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కుదిపేసిందని, ఇప్పుడుకాంగ్రెస్‌ను దెబ్బతీయాలంటే అటువంటి యాత్ర అవసరమని పార్టీ క్యాడర్ భావిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన్ను పదవినుంచి తప్పించడంలో ఒక్కసారిగా చల్లారినఊపు, మళ్లీ ఈ ప్రజాసంగ్రామ యాత్రతో వచ్చిందని స్థానిక నాయకుల్లో స్పష్టమైన అభిప్రాయం. అందుకు అన్ని విధాలా సమర్థుడు బండి సంజయ్ మాత్రమేనన్నది వారిలో వ్యక్తమవుతున్న ఏ కాభి ప్రాయం. ఇదిలావుండగా పార్టీ అధిష్టానం ప్రస్తుతం బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవితో పాటు, నేషనల్ జనరల్ సెక్రటరీగా కూడా కొనసాగిస్తూ రాష్ట్ర రాజకీయాలపై ఆయన ప్రభావం కొనసాగేలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ప్రస్తుతం ఆయన హైకమాండ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇక్కడ గుర్తుకు తెచ్చుకోవాల్సిన విషయం మరోటుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో కంటే పార్టీ 14% అధికంగా ఓట్లు సంపాదించినా కేవలం ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లోనే గెలవగలిగింది. అదే వీధి పోరాటాలు సమర్థవంతంగా చేయగల బండి సంజయ్ ఉన్నట్లయితే పార్టీ ఎదుగుదల మరో తీరులో వుండేదని వివిధ స్థాయిల్లోని నాయకుల విస్పష్ట అభిప్రాయం.

2018 నుంచి గమనిస్తే రాష్ట్రంలో బీజేపీ ఒక క్రమానుగత వృద్ధిని నమోదు చేస్తూ రావడం గమనార్హం. ఉదాహరణకు 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీ ఓట్‌షేర్ 7.1% వుండగా 2023 అసెంబ్లీ ఎన్నికల నాటికి దాదాపు రెట్టింపు అంటే 13.9%కు పెరగడం గమనార్హం. ఇదే సమయంలో అసెంబ్లీలో ఒక్క స్థానం నుంచి ఏకంగా ఎనిమిది సీట్లకు ఎగబాకింది. ఇక 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో మొత్తం 17 ఎంపీ స్థానాల్లో 8 సీట్లను గెలుచుకుంది. 2019 నాటి లోక్‌సభ ఎన్నికల ఓట్‌షేర్ 19.5% వుండగా 2024 నాటికి దాదాపు రెట్టింపు 35.1%కు పెరిగింది. రెండు ఎన్నికల మధ్య ఇంతటి పురోగతిని కనబరచిన పార్టీ 2026 స్థానిక ఎన్నికల్లో కేవలం 14% ఓట్లను సాధించి దారుణ పనితీరును ప్రదర్శించింది. అంటే గత లోక్‌సభ ఎన్నిక లతో పోలిస్తే 21% ఓట్లను కోల్పోయింది. 2020 స్థానిక ఎన్నికల్లో సుమారు 13% ఓట్లతో 330 వార్డుల్లో గెలుపొందిన పార్టీ ప్రస్తుతం14% ఓట్లతో 336 వార్డుల్లో గెలవడం గమనార్హం. అంటే 2024 నాటి ఎదుగుదల కొనసాగివున్నట్లయితే ఈ ఎన్నికల్లో ఇంతకు రెట్టింపునకు పైగా వార్డులు గెలుచుకొని వుండేదన్నది అక్షరసత్యం. బండి సంజయ్ దూకుడు వున్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమయ్యేదనేది కూడా పై విశ్లేషణను బట్టి చూస్తే అర్థమవుతుంది.

రేవంత్ దూకుడుకు కౌంటర్‌గా బండి సంజయ్ వ్యవహరించగలిగేవారని ఫలితంగా ఈ మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ పాలనకు ఒక రెఫరెండంగా మార్చేసి, 70 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ విజయాన్ని సమర్థవంతంగా నిరోధించగలిగేవారన్నది పార్టీలో అంతర్గతంగా వ్యక్తమవుతున్న అభి ప్రాయం. అంతేకాదు బండి సంజయ్ కాంగ్రెస్ పలుకుబడిని బాగా తగ్గించగలిగేవారన్నది ఒక విశ్లేషణ. రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వీధిపోరాట శైలికి బండి సంజయ్ శైలి ఎంతమాత్రం తీసిపోదు. తెలంగాణ అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ నిధుల కేటాయింపు విషయంలో ఆయన ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నేరుగా ఛాలెంజ్ చేయడం విపక్ష నేతల్లో ఆయన్ను ముందు నిలిపింది. తనను తాను బీసీ నేతగా చెప్పు కోవడమే కాదు, దమ్ముంటే బీసీ నేతలను ముందుకు తీసుకురావాలని కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు నేరుగా సవాలు చేసిన ఘనత కూడా ఆయనదే! బీజేపీ గెలిస్తే బీసీ నాయకుడిని (57% బీసీలు)ముఖ్యమంత్రిని చేస్తుందని ప్రకటించి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఇరుకున పెట్టారు. ఈ అంశాలను పరిశీలిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌ను ఢీ అంటే ఢీ అని ఎదురు నిలవాలంటే బండి సంజయ్‌కి మాత్రమే సాధ్యమన్న అభిప్రాయం మెజారిటీ నాయకుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటి కే ఆయన ఉత్తర తెలంగాణ జిల్లాలైన కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలను పార్టీకి పవర్ హౌజ్‌లుగా మార్చేశారు. దక్షిణ, గ్రామీణ తెలంగాణలో పార్టీ ఇంకా బలహీనంగా వుంది. ఈ ప్రాంతాల్లోని 43 మున్సిపాలిటీల్లో పార్టీ ఇంకా ఖాతా తెరవలేదు. ఈ ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఓట్ షేర్ 28.7%. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి పడినచాలా ఓట్లు ఇప్పుడు బీఆర్ఎస్ ఖాతాలో పడటమే ఈ పుంజుకోవడానికి కారణం! ఇప్పుడు బండిసంజయ్ నాయకత్వంలో బీజేపీపట్టణ కార్పొరేషన్లలో చాలా వరకు బీఆర్ఎస్‌ను వెనక్కి నెట్టేసి రెండోస్థానానికి చేరుకుంది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, మున్సిపల్ ప్రాంతాల్లో ఇంకా బీఆర్ఎస్ తన బలాన్ని కొనసాగిస్తూ రెండో స్థానంలో వుండటం గమనార్హం. ఈ గ్యాప్‌ను పూడ్చే సామర్థ్యం కేవలం బండి సంజయ్‌కు మాత్రమే వున్నదనడంలో ఎంతమాత్రం సందేహం లేదు.

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 29-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 02 రూ॥ 6.00



22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ

కట్టా శివ సుబ్రహ్మణ్యం

సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా

8520007444

22ND ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం



మీ

కట్టా రాఘవేందర్ రావ్

సీఈఓ నేటిధాత్రి దినపత్రిక

9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



నిష్పక్షపాత నిర్భయ నిరంతర స్వరం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

Scan QR to hear and read this news in our Netidhatri

ఆదివారం 29-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 02 రూ॥ 6.00







ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# Bandi Sanjay : A Leader Who Has Prove His Mettle!













- He has the ability to garner votes even in regions where his opponents hold significant strength.
- A leader capable of strongly championing the cause of Hindutva.
- A leader who has boldly held the Congress party accountable for its failures.
- Even his political advers aries are compelled to acknowledge his competence.
- He possesses the political acumen to position the BJP as a viable alternative to the Congress.
- Bandi Sanjay serves as the perfect counter to Revanth's aggressive political style.
- He is a formidable force capable of curbing the Congress party's momentum.
- Bandi Sanjay possesses the capability to serve as the guiding compass for the state BJP unit.

## Bandi Sanjay alone possesses the capability to take on Revanth

HYDERABAD, NETIDHATHRI :

Bandi Sanjay Kumar, who currently serves as the Union Minister of State for Home Affairs, was born on July 11, 1971. His parents are Narsaiah and Shakuntala. He completed his secon dary education in 1986 at Sri Saras wathi Shishumandir in Karimnagar. At the age of 12, he joined the Rashtriya Swayamsevak Sangh (RSS) and served as an active volunteer. Subsequently, he entered student politics through the Akhil Bharatiya Vidyarthi Parishad (ABVP). In this capacity, he served as the Karimnagar Town President and later as a member of the State Executive Committee. Furthermore, he held various positions including Town Secretary, Town President, National Secretary for Kerala, and In-charge for Tamil Nadu. In 1996, he traveled across the country for 35 days during the "Surat Rath Yatra" led by senior BJP leader L.K. Advani. In 2005, Bandi Sanjay Kumar was elected as the Corporator for the 48th Division of Karimnagar. He continued to serve as a Corporator from that time until his victory in the 2019 Lok Sabha elections. However, despite contesting as an MLA candidate for the Karimnagar constituency in the 2014 and 2018 Assembly elections, he was defeated by BRS leader Gangula Kamalakar. In 2025, when five farmers in Gambhiraopet, Rajanna Sircilla district, were stranded in the floodwaters of the Manair River, he played a pivotal role in their rescue by contacting Defense Minister Rajnath Singh and arranging for helicopters to be deployed. In April 2023, the police filed a case against Bandi Sanjay regarding the leakage of 10th-grade examination question papers and subsequently sent him to jail. However, in November 2025, the Telangana High Court delivered a verdict stating that he had no involvement whatsoever in the case. He has been representing the Karimnagar constituency since 2019. He served as the President of the Telangana State BJP from March 11, 2020, to July 4, 2023. He is currently a Board Member of the All India Institute of Medical Sciences (AIIMS) in Bibinagar. On March 29, 2023, the BJP High Command appointed him as a National General Secretary of the party.

Currently, if anyone were to ask who the "firebrand leader" of the BJP in Telangana is, the immediate answer would undoub tedly be Bandi Sanjay. He possesses the unique ability to relentlessly corner his political opponents by leveling sensational allegations against them. He is a capable leader who can penetrate deep into areas where his opponents hold a strong foothold and successfully sway voters to his side. In the recent Karimnagar Corporation elections, the credit for securing 'Kashmirgadda'—an area renowned for being a stronghold of the AIMIM—for the BJP goes entirely to Bandi Sanjay! Having begun his career as an RSS/BJP activist, Bandi Sanjay was elected as a Municipal Corporator in Karimnagar on three occasions. The distinction of effectively mobilizing party cadres—drawing upon his background within the RSS and BJP—and leading the party to decisively defeat formidable rivals like the BRS and Congress parties belongs solely to Bandi Sanjay. The fact that the BJP managed to capture 30 out of the 66 seats in the Karimnagar Corporation stands as a testament to Bandi Sanjay's achievements. Furthermore, it was his exceptional leadership prowess that enabled the party to secure a majority with the support of independent candid ates, thereby hoisting the saffron flag over the Karimnagar Corpor ation for the very first time!

Indeed, during his tenure as the BJP State President, Bandi San jay demonstrated his formidable leadership capabilities by successfully boosting the party's vote share from a mere 7% to an impressive 33%. Bandi Sanjay's leadership style is distinct from that of other leaders; his primary strategy involves delivering spirited speeches that captivate the masses, while consistently prioritizing and rewarding those who have remained loyal to the party since its inception. The primary reason why nearly 80% of the tickets in the Karimnagar Municipal Corporation elections were allotted to long-serving party loyalists was the initiative taken by Bandi Sanjay.

Following Bandi Sanjay, G. Kishan Reddy served as the State Party President, a role currently held by N. Ramchander Rao. In fact, the decision by the party high command to remove Bandi Sanjay from the post of Party President is widely regarded as a historic blunder. It must be acknowledged that his aggressive style of functioning, in a sense, gave the party significant momentum. It was under his guidance—and with the current State Party President, N. Ramchander Rao, working alongside him—that party candidates achieved victory in 30 divisions in Karimnagar for the very first time. Internally, many party leaders share the sentiment that had he remained the Party President during the 2023 Assembly elections, the party's fortunes would have been vastly different. A sensation was created at the time when Vijayashanti—a film star who was then a member of the BJP—alleged on one occasion that Bandi Sanjay was removed from the Party Presidency as part of a secret pact struck with the BRS. The underlying implication of her remarks was that this action was taken precisely because Bandi Sanjay had become a source of discomfort to the ruling BRS party.

There is a prevailing opinion that the "firebrand" Bandi Sanjay is the only leader capable of effectively countering the aggressive style of functioning exhibited by Chief Minister Revanth Reddy. The party cadre believes that the *padayatra* (foot march) previously organized by Bandi Sanjay—under the banner of the "Praja Sangrama Yatra"—shook the then-ruling BRS government, and that a similar march is now essential to deal a blow to the Congress party. There is a clear consensus among local leaders that the momentum—which had suddenly cooled down following his removal from office prior to the 2023 Assembly elections—has been reignited by this *Praja Sangrama Yatra*. Furthermore, a unanimous opinion emerging among them is that Bandi Sanjay is the only individual fully capable of sustaining this momentum. Mean while, the party high command is acting strategically to ensure Bandi Sanjay continues to exert influence on state politics; to this end, they have retained him as a National General Secretary in addition to his role as a Union Minister. Currently, acting in accordance with the high command's directives, he is exten ding his full support and coope ration to the State President, N. Ram chander Rao.

There is another significant point worth recalling here: although the party secured a 14% increase in vote share in the 2023 Assembly elections compared to previous polls, it managed to win only eight Assembly seats. Leaders across various levels of the party hold the unequivocal opinion that had Bandi Sanjay—who is adept at effectively leading "street-level" agitations—been at the helm, the trajectory of the party's growth would have been vastly different.

It is noteworthy that, since 2018, the BJP has been recording a consistent and systematic growth trajectory within the state. For instance, while the party's vote share in the state stood at 7.1% during the 2018 Assembly elections, it is remarkable that this figure nearly doubled—rising to 13.9%—by the time of the 2023 Assembly elections. Concurrently, the party's tally in the Assembly surged from a mere single seat to an impressive eight seats. Furthermore, in the 2024 Lok Sabha elections, the party secured 8 out of the total 17 parliamentary seats in the state. While the vote share in the 2019 Lok Sabha elections stood at 19.5%, it nearly doubled to 35.1% by 2024. Yet, the very party that demonstrated such remarkable progress between these two elections delivered a dismal performance in the 2026 local elections, securing a mere 14% of the votes. This implies a loss of 21% of its vote share compared to the previous Lok Sabha elections. It is noteworthy that while the party won 330wards with approximately 13% of the vote in the 2020 local elections, it currently managed to win only 336 wards despite securing 14% of the vote. It is an undeniable truth that had the growth trajectory witnessed in 2024 continued, the party would have won more than double the number of wards in these elections. Furthermore, the aforementio ned analysis suggests that such an outcome would have been possible only had Bandi Sanjay's characteristic assertiveness been at play.

The prevailing sentiment within the party is that Bandi Sanjay would have been able to effectively counter Revanth's aggressive approach; consequently, he could have transformed these municipal elections into a referendum on the Congress administration and successfully thwarted Congress victories in as many as 70 municipalities. Moreover, one analysis suggests that Bandi Sanjay would have been instrumental in significantly diminishing Congress's influence. Indeed, Bandi Sanjay's style of political engagement—characterized by its street-fighting spirit—is in no way inferior to that adopted by Revanth Reddy. His recent act of directly challenging Chief Minister Revanth Reddy regarding Telangana's development and the alloca tion of Central Government funds has positioned him at the forefront of oppo sition leaders. Not only does he project himself as a prominent BC (Backward Classes) leader, but he also holds the distinction of directly challenging both the Congress and BRS parties—daring them to bring forward BC leaders of their own, if they have the mettle to do so. He cornered both the Congress and BRS by declaring that if the BJP comes to power, it would appoint a BC leader (represe nting the 57% BC population) as the Chief Minister. Considering these factors, a consensus is emerging among the majority of leaders that Bandi Sanjay is the only individual capable of standing toe-to-toe with Revanth in the upcoming Assembly elections. He has already trans formed the North Telangana districts—specifically Karimnagar, Nizamabad, and Adilabad—into powerhouses for the party. However, the party remains relati vely weak in South and rural Telangana; in fact, it has yet to open its account in 43 municipalities across these regions. The BRS currently holds a vote share of 28.7% in these areas. The primary reason for this resurgence is that a significant number of votes—which had previously gone to the BJP in the 2024 Lok Sabha elections—have now shifted back into the BRS's fold. Under Bandi Sanjay's leadership, the BJP has now pushed the BRS to the background in most urban corporations, securing the second position for itself. Nevertheless, it is note worthy that across the state—specifically in rural and municipal areas—the BRS continues to maintain its strength and retains the second position. There is absolutely no doubt that Bandi Sanjay is the only leader capable of bridging this gap.



నిష్పక్షపాత నిజమైన నిర్భయం

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 29-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 02 రూ॥ 6.00




# లంచాల మత్తులో తప్పులు ఆ తహసీల్దార్లు చేసున్న రిజిస్ట్రేషన్లు!


















## రైతుల గోస చూడలేక సరిద్దిదే పనిలో పోలీసులు!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- రైతులను మోసం చేస్తున్న దళారులు!
- నమ్మి మోసపోతున్న అమాయకులు!
- పంపకాల పనిలో ఆ తహసీల్దార్లు!
- అక్రమ రిజిస్ట్రేషన్లను అడ్డుకోవాల్సిన బాధ్యత తహసీల్దార్లదే.
- ప్రజల భూములు కాపాడాల్సిన కర్తవ్యం తహసీల్దార్ల ది.
- అయినా అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆరోపణలున్నాయి!
- అందుకే ప్రజలు మోసపోవొద్దని పోలీసులు కోరుతున్నారు.
- అడుగడుగునా పోలీసుల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు!
- అయినా ఆయా మండలాల పరిధిలో యాదేచ్ఛగా ఆగని అక్రమ రిజిస్ట్రేషన్లు.
- పోలీసులు ఏర్పాట్లు చేసిన ప్లెక్సీలే అందుకు సాక్ష్యాలు.
- తహసీల్దార్లు చేయాల్సిన పని పోలీసులు చేస్తున్నారు!
- జనం చేత శబాష్ పోలీస్ అనిపించుకుంటున్నారు.
- తప్పుడు పాస్ పుస్తకాలతో మొప్పైన రియల్ దళారులు.
- రైతుల ఫోటోలు మార్చేసి యాదేచ్ఛగా అమ్మకాలు!
- ఎక్కడో వున్న భూములను రోడ్డు సైడ్ అని కూడా నమ్మించి మోసం చేస్తున్నారు.
- పసిగట్టిన పోలీసులు ప్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేస్తున్నారు.

## పూర్తి వివరాలు త్వరలో మీ "నేటిధాత్రి"లో..






# నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 29-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 02 రూ॥ 6.00






# మూసీని అడ్డుకుంటే శివతాండవమే

- ప్రజలే అడ్డుకున్న వారికి బుద్ధి చెబుతారు
- మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం
- దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం
- మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సీఎం రేవంత్







రంగారెడ్డి, నేటిధాత్రి:
రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అని వివరించారు.. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారిందని దానిని మార్చాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, సిఎస్ రామకృష్ణారావు,డిజిపి శివధర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం

- నియామకాల్లో తీరని జాప్యం.. సంక్షేమంలోనూ అదే వైఖరి
- అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్



హైదరాబాద్, నేటిధాత్రి:
పోలీస్ శాఖ, ఆర్టీసీ, బీసీ సంక్షేమ అంశాలపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు శనివారం వాకౌట్ చేశారు. అంతకుముందు సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ, పోలీసు శాఖపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు.

"పోలీసు శాఖ ముఖ్యమంత్రి వద్దనే ఉన్నప్పటికీ, ఇంత నిర్లక్ష్యం ఎందుకు?" అని ప్రశ్నించిన ఆయన, పోలీసులు రాత్రింబవళ్లు శ్రమిస్తూ రాష్ట్ర భద్రత కోసం పనిచేస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో పోలీసులకు గౌరవం, ప్రాధాన్యం ఇచ్చామని, కొత్త కమిషనరేట్లు ఏర్పాటు చేసి, అనేక పోస్టులు భర్తీ చేశామని తెలిపారు.

అయితే, ప్రస్తుతం పోలీసుల టీఏలు, డీఏలు, సరెండర్ లీవులు పెండింగ్‌లో ఉన్నాయని, కొన్ని జిల్లాలకు మాత్రమే చెల్లింపులు జరుగుతున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. పోలీసుల ఆరోగ్య భద్రతా పథకాన్ని పరిమితం చేశారని, ప్రమోషన్లను పక్కన పెట్టారని, ఈహెచ్ఎస్ అమలు విషయంలోనూ ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.

## 17 వేల ఖాళీలపై సమాధానం లేదని ఆగ్రహం

2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని, వేలాది అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. పోలీసు శాఖలో 17 వేల ఖాళీలు ఉన్నప్పటికీ భర్తీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని అన్నారు.

గత ఏడాదితో పోలిస్తే పోలీసు శాఖ బడ్జెట్‌ను ఎందుకు తగ్గించారని కూడా ఆయన ప్రశ్నించారు.

అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, బీసీ సబ్‌ప్లాన్ నిధుల కేటాయింపుపై స్పష్టత లేదని, పోలీసులకు కొత్త వాహనాల సరఫరా, సంక్షేమం, ఆరోగ్య భద్రత వంటి అంశాల్లో ప్రభుత్వం సమాధానం చెప్పలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం దారుణం

- డిమాండ్ బుక్స్‌లో అవుట్‌కమ్ బడ్జెట్ ముద్రించారు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం దారుణంగా మారిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. బడ్జెట్‌కు సంబంధించిన డిమాండ్ బుక్ మరియు అవుట్‌కమ్ బడ్జెట్ బుక్ ఒకేలా ముద్రించబడటం తీవ్ర బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.

శనివారం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన జగదీశ్ రెడ్డి, "ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారో, సర్కస్ నడిపిస్తున్నారో అర్థం కావడం లేదు" అని తీవ్రంగా స్పందించారు. అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని, ఆర్థిక శాఖలో సమన్వయం పూర్తిగా లోపించిందని ఆరోపించారు.

## ఇది పొరపాటు కాదు.. నేరమే

అవుట్‌కమ్ బడ్జెట్, ఈ ఏడాది గ్రాంట్స్ బుక్‌లు ఒకేలా ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. గతంలో సాధించిన ఫలితాలు, ఈ ఏడాది కేటాయింపులపై ప్రభుత్వానికి స్పష్టత లేదని విమర్శించారు.

"డిమాండ్ బుక్, అవుట్‌కమ్ బడ్జెట్ బుక్ కాపీ–పేస్ట్ చేసినట్లుంది. పవిత్రమైన అసెంబ్లీలో ప్రవేశపెట్టే పత్రాల విషయంలో ఇంత నిర్లక్ష్యం ఎలా?" అని ప్రశ్నించారు. ఇది సాధారణ పొరపాటు కాదని, "ఇది పొరపాటు కాదు.. నేరమే" అని స్పష్టం చేశారు. తప్పిదానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుని, సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# బెట్టింగ్ ఊబిలో పడొద్దు.. బతుకును ఛిద్రం చేసుకోవద్దు

- ఐపీఎల్ ప్రారంభంతో యువతకు సీపీ సజ్జనార్ హెచ్చరిక
- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌పై కఠిన నిఘా





హైదరాబాద్, నేటిధాత్రి:
ఐపీఎల్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో, క్రికెట్‌ను కేవలం క్రీడగా మాత్రమే ఆస్వాదించాలని, బెట్టింగ్ అనే

12లో

# ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

- అసెంబ్లీలో స్వాధీన తీర్మానానికి
- ఆమోదం మెట్రో విస్తరణకు మార్గం సుగమం

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్ మహానగర రవాణా వ్యవస్థలో కీలక మలుపు తిరిగింది. ఇప్పటివరకు ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది.

ఈ నిర్ణయంతో మెట్రో రైలు ఇకపై ప్రభుత్వ ఆధ్వర్యంలో నడవనుండగా, నగరవాసుల చిరకాల వాంఛ అయిన మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులు తొలగనున్నాయి. ఇప్పటికే మెట్రో స్వాధీనానికి సంబంధించిన దాదాపు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయని, ఈ నెల 31 నుంచే ప్రభుత్వం నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమైందని సీఎం సభలో వెల్లడించారు.

## ఫేజ్–2 విస్తరణకే స్వాధీనం

మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరిన ముఖ్యమంత్రి, ఈ స్వాధీనం వెనుక ప్రధాన ఉద్దేశం ఫేజ్–2 విస్తరణకు వేగం ఇవ్వడమే అని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఫేజ్–1 ప్రైవేట్ నిర్వహణలో ఉండటం వల్ల కొత్త మార్గాల నిర్మాణం, సాంకేతిక సమన్వయం, చట్టపరమైన అనుమతుల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. అందుకే ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్–1ను 'హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ్' ద్వారా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

76.4 కి.మీ ఫేజ్–2ఏ.. 86.1 కి.మీ ఫేజ్–2

మెట్రోను నగర నలుమూలలా విస్తరించేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది.

**ఫేజ్–2ఏ కింద 76.4 కిలోమీటర్లు , ఫేజ్–2బి కింద 86.1 కిలోమీటర్లు**

కొత్త మార్గాల విస్తరణకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సీఎం తెలిపారు. ఈ విస్తరణ పూర్తయితే హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. టికెట్ ధరలు, సౌకర్యాలపై ప్రభుత్వ నియంత్రణ ప్రభుత్వం నేరుగా నిర్వహణ బాధ్యతలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో

**టికెట్ ధరల నియంత్రణ**
**మెరుగైన ప్రయాణికుల సౌకర్యాలు**
**కొత్త మార్గాల అనుసంధానం**
**సేవల విస్తరణ**

మరింత సులభతరం కానున్నాయని సీఎం పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా మెట్రో సేవలను బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు.

హరీశ్‌రావు అభ్యంతరం

అయితే, ఈ తీర్మానంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. "మెట్రో తీర్మానంపై సభలో సరైన చర్చ జరగలేదు. ఇది ఏకగ్రీవ ఆమోదం కాదు.. ఏకపక్ష ఆమోదం" అని మండిపడ్డారు.

ఇప్పటికే నష్టాలతో సతమతమవుతున్నామని, మెట్రో నిర్వహణ నుంచి తప్పుకుంటామని ఎల్ అండ్ టీ సంస్థ గత నాలుగైదేళ్లుగా చెబుతోందని ఆయన గుర్తుచేశారు. సుదీర్ఘ చర్చల తర్వాత, ఎల్ అండ్ టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణంతో పాటు, సంస్థ ఈక్విటీ వాటా రూ.2 వేల కోట్ల చెల్లింపుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.


# ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో


హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

తీర్మానాలు ఏకపక్షంగా ఆమోదించడం సరికాదు: హరీష్‌రావు

అసెంబ్లీలో తీర్మానాలను ఏకపక్షంగా ఆమోదించడం సరికాదని ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు. ఖనిజాలపై ఏటా ఆదాయం పెరుగుతోందని తెలిపారు. మైనింగ్ శాఖలో అనేక అక్రమాలు జరుగుతున్నాయంటూ ఆరోపించారు. తాను అన్ని ఆధారాలతోనే మాట్లాడుతున్నానన్నారు. తెలంగాణకు వచ్చే ప్రతి రూపాయిని కాపాడుకోవాలని కోరారు.

## ప్రభుత్వానికి ఎల్‌అండ్‌టీ విజ్ఞప్తి..



నష్టాలతో సతమతమవుతున్నామని, మెట్రో రైలు నిర్వహణ నుంచి తప్పుకొంటామని నాలుగైదేళ్లుగా ఎల్‌అండ్‌టీ సంస్థ చెబుతోంది. ఇదే విషయాన్ని గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లింది. సుదీర్ఘ చర్చల తర్వాత ఎల్‌అండ్‌టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణంతో పాటు సంస్థ ఈక్విటీ వాటా రూ.2 వేల కోట్లను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఎల్‌అండ్‌టీ నుంచి మెట్రో రైలును టేకోవర్ చేసిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండానే ప్రభుత్వం కార్యకలాపాలను నిర్వహించనుంది.

# 'కంచె చేను మేసినట్లుగా ఉంది'

- మంత్రి కంపెనీ అక్రమాలను పట్టించుకోరా?
- మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో దుమారం

హైదరాబాద్, నేటిధాత్రి:
అక్రమ మైనింగ్, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబానికి చెందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రాఘవ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంపై అసెంబ్లీలో శనివారం తీవ్ర దుమారం చెలరేగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలతో సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## 'నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్'

సభలో మాట్లాడిన హరీశ్‌రావు, "కంచె చేను మేసినట్లు… రక్షకుడే భక్షకుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుతోంది" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోందని, రాఘవ కన్‌స్ట్రక్షన్ నడుపుతున్న క్రషర్లకు అవసరమైన అనుమతులు లేవని ఆరోపించారు. క్రషర్ నడపాలంటే ఎనిమిది రకాల అనుమతులు అవసరమని, కానీ నిబంధనలు పాటించకుండా కార్యకలాపాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు కనిపించడం లేదని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు కూడా లేఖ రాసినా ప్రయోజనం లేకపోయిందని అన్నారు. హౌస్ కమిటీ లేదా సిట్టింగ్ జడ్జి విచారణ కోరిన హరీశ్ "మంత్రి పదవిలో ఉన్న వ్యక్తికి సంబంధించిన అంశంపై విచారణ జరపడం సరైన పద్ధతి కాదు. మంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత విచారణ జరగాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అలాగే, హౌస్ కమిటీ వేయాలి లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి అని పట్టుబట్టారు. మంత్రుల కౌంటర్ హరీశ్‌రావు వ్యాఖ్యలపై మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ తీవ్రంగా స్పందించారు.

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "విచారణ కోరారు… జరిపిస్తామని అన్నాం… ఇంకా ఏంటి? మంత్రి పేరు ఎలా తీసుకుంటారు? అడ్డగోలు ఆరోపణలు సరికాదు. హరీశ్‌రావు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి" అని అన్నారు. 'ఆ కంపెనీతో మంత్రికి సంబంధం లేదు'

రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి డైరెక్టర్ కాదని చైర్మన్ కాదని ఆ సంస్థతో ప్రత్యక్ష సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. "వారి కుటుంబ సభ్యులకు వ్యాపారం ఉంటే అది తప్పు కాదు. కానీ కంపెనీ నిబంధనలు ఉల్లంఘిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. 'తప్పయితే ఉరిశిక్ష వేయండి' ఈ క్రమంలో హరీశ్‌రావు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. "నా ఆరోపణలు తప్పయితే ఉరిశిక్ష వేయండి" అంటూ సవాల్ విసిరారు. వ్యాపారం చేయడం తప్పు కాదని, కానీ మైనింగ్ లైసెన్స్ లేకుండా క్రషర్ నడపడం తప్పు అని స్పష్టం చేశారు.

## సభలో ఉద్రిక్తత.. నినాదాలు

ప్యానెల్ స్పీకర్ బాలు నాయక్ హరీశ్‌రావు వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరగా, సభలో బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. మైనింగ్ అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ చర్చతో అసెంబ్లీలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# వారంరోజుల పాటు వన్ వే

**ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలి**

**దామెర ఎస్సై కొంక అశోక్ సూచన**



**పరకాల, నేటిధాత్రి:** పరకాల నియోజకవర్గం దామెర మండల పరిధిలోని ఊరుగొండ నుండి ఎన్ఎస్ఆర్ హోటల్ వరకు జాతీయ రహదారిపై రోడ్డు మరమ్మతు పనులు నేటి నుండి ప్రారంభమయ్యాయి. ఈ పనులు వారం రోజుల పాటు కొనసాగనున్న నేపథ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రోడ్డు పనుల దృష్ట్యా ఈ మార్గంలో వన్-వే విధానం అమలు చేస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో వాహనదారులు ఓవర్‌టేకింగ్ చేయకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. దామెర ఎస్సై కొంక అశోక్ మాట్లాడుతూ, రోడ్డు పనుల సమయంలో ప్రమాదాలు జరగకుండా వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రత్యేకంగా ఊరుగొండ మార్గంలో ప్రయాణించే వారు అప్రమత్తంగా ఉండి, సూచించిన మార్గదర్శకాలను పాటిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం సాఫీగా సాగుతుందని పోలీసులు తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా చేపట్టిన ఈ చర్యలకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# వాహనాలకు ఇబ్బంది కలగకుండా మున్సిపల్ చర్యలు.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలోని పండ్ల దుకాణాలను రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి చిరు వ్యాపారస్తులను రోడ్డుపై జరుగుతున్న యాక్సిడెంట్లను దృష్టిలో ఉంచుకొని వాహనదారుల రాకపోకలకు ఆటంకాలు రాకుండా రోడ్డుకు దూరంగా పెట్టాలని ఒక మార్కును నియమించి ఆ మార్కు బయట పెట్టవద్దని సూచించారు. మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఉడిత్యాలలో ప్రీ-ప్రైమరీ చిన్నారులకు దుస్తుల పంపిణీ.



**జడ్చర్ల, నేటిధాత్రి:** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని ఉడిత్యాల గ్రామంలో శనివారం ద్వాక్రా మహిళా సంఘం ఆధ్వర్యంలో.. ప్రీ-ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ ముఖ్యంగా పాల్గొని చిన్నారులకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు చక్కెర శ్రీధర్ గౌడ్ ద్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 6లోగా అప్లై చేసుకోండి

**జర్నలిస్టుల అక్రెడిటేషన్లపై ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక** డెస్క్, నేటిధాత్రి:

రాష్ట్రంలోని జర్నలిస్టులు అక్రెడిటే షన్ కోసం ఏప్రిల్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక తెలిపారు. జర్నలిస్టులు తమ యాజమాన్యాలు ఇచ్చే సిఫార్సు లేఖ, ఇతర అర్హతల లేఖలను జత చేస్తూ అప్లికే షనన్ను పూర్తి చేసి అప్లోడ్ చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయనున్న ట్లుగా ఆమె వివరించారు. ఏప్రిల్ రెండో వారంలో కమిటీ మరోసారి సమావేశమై అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ ఇప్పటికే రెండుసార్లు సమావేశమైందని జీవో అమలు, విధి విధానాలపై చర్చించి అర్హులైన ప్రతి జర్నలిస్టులకు సమాన అవకాశాలు కల్పించేలా ప్రక్రియను కొనసాగిస్తామని చెప్పారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టుల వివరాలను కమిటీ సమీక్షించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హత ప్రమాణాలు పూర్తి చేసిన వారికి అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లుగా వివరించారు.

# అనారోగ్యంతో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ సహాయం



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ మూడో వార్డు లో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయిన బూడిద లక్ష్మమ్మ గారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి. బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత గారి సహకారంతో 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. లక్ష్మమ్మ గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ చైర్మన్ బరిగే రమ్య రాశీచందర్ ఆలేరు నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుడ్ల నరేష్ కుమార్ యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీ గుండు నర్సింహ బూడిద భాను బూడిద కరుణాకర్ బూడిద ప్రశాంత్ బూడిద రాజు బూడిద సన్నీ. బూడిద మచ్చగిరి బూడిద గణేష్ బూడిద శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డ్ వెంటనే ఏర్పాటు చేయాలి...



**టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్**

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** సింగరేణిలో యధావిధిగా మెడికల్ బోర్డు నిర్వహించాలని, నిలిచిపోయిన మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని టీబీజీకేఎస్ మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్ డిమాండ్ చేశారు. శనివారం టీబీజీకేఎస్ యూనియన్, బిఆర్ఎస్ నాయకులు కలిసి రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ మధు కుమార్ కు వినతి పత్రాన్ని అందించారు. కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ మాట్లాడారు. ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం సరికాదని అన్నారు. ఏసీబీ, విజిలెన్స్ పేరిట మెడికల్ బోర్డును కాలయాపన చేయడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వ తీరును కార్మిక లోకమంతా గమనించాలన్నారు .ప్రభుత్వం స్పందించి వెంటనే మెడికల్ బోర్డును పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 30న అన్ని ఏరియా ల జిఎం కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు కృష్ణ, సురేష్, దబ్బేటి సంతోష్,బిఆర్ఎస్ నాయకులు రామిడి కుమార్, జాడీ శ్రీనివాస్,మహేందర్ రమేష్, రామిడి లక్ష్మీ కాంత్ చంద్రకిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరికోల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

**శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పోచంపల్లి మాజీ ఎమ్మెల్యే చల్లా,ఫర్టిలైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగూర్ల**



**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని వరికోల్ గ్రామంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ,నూతన ఫంక్షన్ హాల్,శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం గ్రామంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,ఫర్టిలైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు పాల్గొని చత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరించారు అనంతరం, నూతన ఫంక్షన్ హాల్ ఆవిష్కరించారు అదేవిధంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు వరికోల్ గ్రామ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమార్ స్వామి,మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి,గ్రామ ఉపసర్పంచ్ మురాల భుజంగరావు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సబ్ రిజిస్ట్రార్ ని బ్లాక్ మెయిల్ చేసిన కేసులో నకిలీ విలేకరి, మాజీ రిజిస్ట్రార్ అరెస్ట్..

**మొబైల్ ఫోన్లు స్వాధీనం..**

**వివరాలు వెల్లడించిన వన్ టౌన్ సిఐ రాజారెడ్డి...**





**మదనపల్లె, నేటిధాత్రి:** మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ గురుస్వామి నాయుడును బ్లాక్ మెయిల్ చేసిన కేసులో నకిలీ విలేకరి, మాజీ రిజిస్ట్రార్ లను శుక్రవారం మదనపల్లె ఒకటో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నిందితులను అరెస్ట్ చూపుతూ రహీముల్లాలు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ గా పనిచేస్తున్న గురుస్వామి నాయుడును చిత్తూరు జిల్లా,గంగాధర నెల్లూరుకు చెందిన నకిలీ విలేకరి దొరస్వామి,మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గతంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన కోదండరామయ్యలు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. చాలా అవకతవకలకు పాల్పడి, ఆస్తులు



సంపాదించావని,నీ గుట్టు మాకు తెలుసని,మాకు రూ. 50 లక్షలు నగదు కానీ లేదా అంత విలువైన స్థలం కానీ ఇవ్వాలని లేదంటే నిన్ను బజారు కీడుస్తామంటూ తరచూ ఫోన్లు,చేయడం,వాట్సాప్ సందేశాల ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. దీంతో సబ్ రిజిస్ట్రార్ గురుస్వామి నాయుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నారన్నారు. దీంతో నిందితులిద్దరిని అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు. లక్ష్యాలను అధిగమిస్తున్న సబ్ రిజిస్ట్రార్ గురుస్వామి నాయుడు సబ్ రిజిస్టర్ శాఖలో గత 27 ఏళ్లుగా పనిచేస్తున్న గురుస్వామి నాయుడు ఏడుమార్లు ఉన్నత ఉద్యోగిగా ప్రభుత్వం నుంచి అవార్డులు అందుకున్నాడు. రాయచోటిలో పనిచేసిన సమయంలో కలెక్టరేట్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడిన రికార్డు ఉంది. తప్పుడు రిజిస్ట్రేషను కు వచ్చిన వారిని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసి ప్రభుత్వ భూములు కాపాడిన దాఖలాలు ఉన్నాయి. ఇలా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్నత లక్ష్యంతో పనిచేస్తున్న గురుస్వామి నాయుడుని అభాసపాలు చేసి,మదనపల్లి నుంచి బదిలీ చేయించాలనే దురుద్దేశం,కుట్రతోనే అతనిపై తప్పుడు ఆరోపణలు చేసి బ్లాక్ మెయిలింగ్ దిగినట్లు తెలిసింది. నకిలీ విలేకరిపై గతంలో రెండు కేసులు నమోదు చిత్తూరు జిల్లా,గంగాధర నెల్లూరుకు చెందిన దొరస్వామి కొన్ని పత్రికల్లో పనిచేస్తూ బ్లాక్ మెయిలింగ్ పాల్పడడంతో అతనిపై చిత్తూరు వన్ టౌన్ లోను,కృష్ణాజిల్లా కూచిపూడిలోను బ్లాక్ మెయిలింగ్ కేసులు నమోదయ్యాయి. దీంతో అతన్ని తొలగించడంతో సోషల్ మీడియా ద్వారా నకలి విలేకరి అవతారం ఎత్తి తాజాగా మదనపల్లె సబ్ రిజిస్ట్రారును బ్లాక్ మెయిల్ చేయడంతో కటకటాలపాలయ్యాడు. రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ కోదండరామయ్య ఆదినుంచి వివాదాస్పుదే మదనపల్లెలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తూ రిటైర్డ్ అయిన కోదండరామయ్య ఆయన పనిచేసిన సమయంలో స్థానికంగా ఉంటున్న మార్పూరి వెంకటేష్ కు సంబంధించిన ఆస్తులను మరొకరికి అంటగట్టడంలో కీలకంగా వ్యవహరించాడు. అంతేకాకుండా పాకాలలో సబ్ రిజిస్ట్రార్ సస్పెండ్ కావడానికి పరోక్షంగా కారణమయ్యాడు. ఇతను ముందు నుంచి వివాదాస్పడిగానే ఉంటూ బ్లాక్ మెయిలింగ్ పాల్పడుతుండడంతో కటకటాల పాలయ్యాడు. పోలీసులు వీరి పాత కేసులను పరిశీలించి అరెస్ట్ చేసి రిమాండ్ పంపించారు.

# టీబీజీకేఎస్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**సింగరేణి కార్మికులకు మెడికల్ బోర్డును వెంటనే అమలు చేయాలి**

**సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన నాయకులు**

**బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టిబిజికేఎస్ సంఘం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి,టీబీజీకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి,వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి టిబిజికెఎస్ నాయకులు, బడిదల సమ్మయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగరేణి కార్మికులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం వారసత్వ ఉద్యోగాలకు చట్టబద్ధత లేని సమయంలో, 115 మెడికల్ బోర్డుల ద్వారా 13,119 మంది కార్మిక బిడ్డలకు కారుణ్య నియామకాలు కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. నేటి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏడాది కాలంగా (మార్చి 2025 నుండి) ఒక్క మెడికల్ బోర్డు కూడా నిర్వహించకుండా 2000 మంది అనారోగ్యంతో ఉన్న కార్మికుల జీవితాలతో ఈ ప్రభుత్వం చెలగాటం అడుతుంది. సింగరేణిలో ఇచ్చిన గ్యారంటీలు నెలకు 3 మెడికల్ బోర్డులు నిర్వహిస్తామన్న ఎన్నికల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కడం అన్యాయం. వారసత్వ ఉద్యోగాల వల్ల సింగరేణి కుంటుపడిందని చెప్పడం అబద్ధం! ప్రభుత్వం చెల్లించాల్సిన 50 వేల కోట్ల బకాయిల వల్లే సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. మారు పేర్ల విజిలెన్స్ అంశం పై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. అక్టోబర్ 2025 నుండి ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న డిపెండెంట్లకు ఉద్యోగ నియమక పత్రలు వేంటనే ఇవ్వాలి. బట్టి విక్రమార్క కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైకరి నశించాలి..తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ సంఘం పిలుపునిచ్చారు

# ప్రతి నెల 30న పౌర హక్కుల దినోత్సవం జరపాలి.

**తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత.**



**చిట్యాల, నేటిధాత్రి:** శనివారం రోజున చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో ప్రతినెల 30న పౌర హక్కుల ( సివిల్ రైట్స్ డే) దినోత్సవాన్ని జరపాలని అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య తహసిల్దార్ కి వినతి పత్రం అందించడం జరిగింది.

ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతినెల 30న గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవం సంబంధించిన అధికారులు జరుపాలని ఈ పౌర హక్కుల దినోత్సవం లో గ్రామ సర్పంచి వార్డ్ మెంబర్లు వివిధ కులాల ప్రజలు ఇందులో పాల్గొనే విధంగా చూడాలని ముఖ్యంగా సహా పంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని అన్నారు ఎస్సీలు ఎదుర్కొంటున్న అంటరానితనం కుల వ్యవస్థ మూఢనమ్మకాలు అస్పృశ్యత అను అంశాలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్కర్లుంచాలని అన్నారు. పౌర హక్కుల దినోత్సవం నిర్వహించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గారు మరియు సంబంధించిన రాష్ట్ర అధికారులను డిమాండ్ చేశారు. లేని యెడల దళిత సంఘాల తో కలిసి దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు కార్యదర్శి దాసారపు నరేష్ అంబేద్కర్ వాదులు గురుకుంట్ల కిరణ్ గుర్రపు తిరుపతి నేరేళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రతినెల 30న పౌర హక్కుల దినోత్సవం జరపాలి.

**తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత.**

**అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత పుల్ల మల్లయ్య**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** శనివారం టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ మారపల్లి కొమురయ్య ఆధ్వర్యంలో ప్రతినెల 30న గ్రామాలలో పౌర హక్కుల ( సివిల్ రైట్స్ డే) దినోత్సవాన్ని జరపాలని అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య తహసిల్దార్ విజయలక్ష్మి కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతినెల 30న గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవం సంబంధించిన అధికారులు జరుపుతున్నారు . ఈ పౌర హక్కుల దినోత్సవం లో గ్రామ సర్పంచి వార్డ్ మెంబర్లు వివిధ కులాల ప్రజలు ఇందులో పాల్గొనే విధంగా చూడాలని ముఖ్యంగా సహా పంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని అన్నారు ఎస్సీలు ఎదుర్కొంటున్న అంటరానితనం కుల వ్యవస్థ మూఢనమ్మకాలు అస్పృశ్యత అను అంశాలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నారు .దేశ రాష్ట్రవ్యాప్తంగా పౌర హక్కుల దినోత్సవం రోజు అధికారులు కొందరు తూతూ మంత్రంగా జరుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల గ్రామాలలో ఇంకా కుల వ్యవస్థ అంటరానితనం కొనసాగుతుందని చెప్పారు. ప్రభుత్వాలు అధికారులు ఈ కుల వ్యవస్థ జరిగిన గ్రామాలలోని వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పౌర హక్కుల దినోత్సవం నిర్వహించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధించిన అధికారులను డిమాండ్ చేశారు. లేని యెడల దళిత సంఘాల తో కలిసి దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ అరకొండ రాజయ్య అంబేద్కర్ వాదులు గోదా బిక్షపతి అరకొండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్

**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, 6వ వార్డులోని బాబా నగర్ కాలనీలో సీసీటీవీ కెమెరాలు మరియు ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేశారు. సాయంత్రం ముఖ్య అతిథులుగా విచ్చేసిన జహీరాబాద్ రూరల్ ఎస్ఐ శ్రీ కాశీనాథ్ మరియు సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ గౌడ్ సీసీటీవీ కెమెరాలు, ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. బాబా నగర్ నాయకులు మరియు యువత పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించండి

**ములుగుటౌన్, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూపాయలు 18 వేలు నిర్ణయం చేయాలని ఇతర సమస్యల పరిష్కరించాలని కోరుతూ శనివారం రోజు న హైదరాబాద్ లోనీ డిబిఆర్ మిల్లు నుండి ర్యాలీగా బయలుదేరి ఇందిరాపార్క్ ధర్నా చేస్తున్న ఆశాలను పోలీసులు అక్రమ అరెస్టులు చేసి హైదరాబాదులోని వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం అమానుషమని తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు కొప్పుల రఘుపతి , రత్నం రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులకు, ఆశలకు మధ్య తోపులాటలు జరిగాయి. నాయకులతోపాటు ఆశాలకు చాలామందికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. అనంతరం వేలాది మందిని అరెస్టు చేసి హైదరాబాదులోనీ వివిధ పోలీస్ స్టేషన్లలో పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధర్నా చౌక్ లో ధర్నాకు పర్మిషన్ ఇవ్వకుండా రిజెక్ట్ చేయడం అన్యాయమని అన్నారు. ఇది ప్రజా పాలన కాదని నిర్బంధ పాలన అని అన్నారు. ఆశాలను ఎక్కడికి అక్కడ అరెస్టులు చేశారని, ఆశాల పైన రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన నిర్బంధాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగించిందని ఈ దుర్మార్గ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఆశా వర్కర్లు అడుగుతున్న డిమాండ్స్ అన్నింటిని పరిష్కారం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల కాలంలో ఆశా వర్కర్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అనేక పోరాటాలు నిర్వహించాము. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఆశాలకు ఫిక్స్ వేతనం నిర్ణయం చేయకుండా ఇతర సమస్యలు పరిష్కారం చేయకుండా మోసం చేసిందని అన్నారు. అనేక హామీలు ఇచ్చి హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అన్నారు. కనీసం ప్రజాస్వామ్య హక్కులు కూడా లేకుండా కాలరాస్తుందని విమర్శించారు

# బెట్టింగ్ ముఠాలకు ఎస్సై క్రాంతి కుమార్ పటేల్ వార్నింగ్

**జహీరాబాద్, నేటిధాత్రి:** ఐపీఎల్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో క్రికెట్ అభిమానులకు జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంగం మండల పోలీస్ స్టేషన్ ఎస్సై క్రాంతి కుమార్ పటేల్ కీలక విజ్ఞప్తి చేశారు. క్రికెట్ను కేవలం ఒక క్రీడగా మాత్రమే ఆస్వాదించాలని, బెట్టింగ్ అనే మాయలో పడి విలువైన జీవితాలను, కుటుంబాలను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. ఇవాళ (నేటి ధాత్రి ) ప్రత్యేక పత్రికలో ఆయన ఈ అంశాలను వెల్లడించారు. గతంలో ప్రభుత్వం వందలాది బెట్టింగ్ యాప్లను నిషేధించినప్పటికీ, నిర్వాహకులు ఇప్పుడు టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కొత్త రూపంలో ఈ దందాను కొనసాగిస్తున్నారని ఎస్సై క్రాంతి కుమార్ పటేల్ తెలిపారు.. కేవలం డబ్బు కోసం ఇటువంటి ప్రమాదకరమైన యాప్లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఆన్లైన్ ద్వారానే కాకుండా, నగర శివార్లలోని ఫామ్ హౌస్లు, ఇతర రహస్య హస్య ప్రాంతాల్లో సాగే ఆఫ్లైన్ బెట్టింగ్లపై కూడా పోలీసుల ప్రత్యేక నిఘా ఉందని స్పష్టం చేశారు.



# చలో బొంబాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**అయినవోలు, నేటిధాత్రి:** ఎంఆర్పిఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న "చలో బొంబాయి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో మండల కన్వీనర్ బరిగల ఏలియా అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోక్కల నారాయణ మాదిగ గారు హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 7, 2026న జరగనున్న "చలో బొంబాయి" కార్యక్రమం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని, మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు కలిసి ఈ



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలందరూ పూర్తి స్థాయిలో సహకరించి కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేయాలని నాయకులు కోరారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు బొక్కల అనిల్ మాదిగ, సీనియర్ నాయకులు బర్ల బాబు మాదిగ, ఆరూరి కుమారస్వామి మాదిగ, మండల అధికార ప్రతినిధి సింగారపు చంద్రమౌళి మాదిగ, అయినవోలు అధ్యక్షులు మొలుగురి సంజీవ మాదిగ, ఇదా భాస్కర్ మాదిగ, బారిగల కుమార్ మాదిగ, కొత్తూరు ఎస్పాల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల యువత నుండి దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు

**▶▶ జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఈ.ఈ. చాతరాజుల దుర్గాప్రసాద్**

**మంచిర్యాల, నేటిధాత్రి:** 2025-26 సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కలముల కార్యకరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ ఆమోదిత మొదటి విడత పథకాల కోసం అర్హత గల ఎస్.సి. యువత దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఏప్రిల్ 2వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఈ.ఈ. చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈ.వి. ద్విచక్ర వాహన లక్ష్యం 185 యూనిట్లకు గాను 608 దరఖాస్తులు, ఈ.వి. త్రిచక్ర వాహనం (సరకు/ప్రయాణికుల రవాణా) లక్ష్యం 91 యూనిట్లకు గాను 838 దరఖాస్తులు, వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం లక్ష్యం 19 యూనిట్లకు గాను 73 దరఖాస్తులు ఆన్ లైన్ లో https://tgobmms.cgg.gov.in నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల షెడ్యూల్డ్ కులములకు చెందిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# జిల్లావ్యాప్తంగా పోలీసుల తనిఖీలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు, జిల్లావ్యాప్తంగా పోలీసులు చెక్ పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించారు. జహీరాబాద్, నారాయణఖేడ్ అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి, అనుమానాస్పద వాహనాలను పూర్తిగా తనిఖీ చేశారు. మద్యం, గంజాయి, పేలుడు పదార్థాలు, అక్రమ ఆయుధాలు, ఇతర నిషేధిత వస్తువుల రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

# గణితంలో డాక్టరేట్ సాధించిన రాజకుమార్

**డెస్క్, నేటిధాత్రి:** కాకతీయ విశ్వవిద్యాలయం గణిత శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి గడ్డం రాజ్ కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం చేయబడింది.

ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల శనివారం ప్రకటించారు. గడ్డం రాజ్ కుమార్ గణితంలో, విభాగ ఆచార్యులు డాక్టర్ కే. సోమయ్య పర్యవేక్షణలో తన పరిశోధనను విజయవంతంగా పూర్తిచేశారు. హనంకొండలోని రెడ్డి కాలనీకి చెందిన డాక్టర్ గడ్డం రాజ్ కుమార్‌ను వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.



# ముదిగుంట లో ఇంకుడు గుంతలను పరిశీలించిన దూరదర్శన్ సిబ్బంది



**జైపూర్, నేటిధాత్రి:** మండలంలోని ముదిగుంట గ్రామంలో ఇంకుడు గుంతలను పరిశీలించిన దూరదర్శన్ సిబ్బంది. ప్రధాన మంత్రి మనకి బాత్ ప్రోగ్రాం లో భాగంగా దూరదర్శన్ ఛానల్ వారు శనివారం ముదిగుంట గ్రామంలో నిర్మించిన ఇంకుడు గుంతలను ఇంటింటికి తిరిగి పరిశీలించారు. ఇంకుడు గుంతలు నిర్మాణం వలన లబ్ధిదారులకు, గ్రామానికి జరిగిన ప్రయోజనాలను లబ్ధిదారుల నుండి అడిగి తెలుసుకున్నారు. వాటర్ షెడ్ డిపార్ట్మెంట్ వారు ఫారెస్ట్ లో చేపట్టిన నీటి కుంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముదిగుంట గ్రామ సర్పంచ్ ఆకుల రవికుమార్, ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, ఎంపీఓ శ్రీపతి బాబురావు, పంచాయతీ కార్యదర్శి పి. సురేష్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి లో మహిళల పాత్ర పెంచడమే లక్ష్యం



**▶▶ మంత్రి నారా లోకేష్ మంత్రి లోకేష్ ని కలిసిన..**

**▶▶ అన్న అనిత యాదవ్ అన్న అనిత యాదవ్..**

**తిరుపతి, నేటిధాత్రి:** రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్రను మరింత పెంచే దిశగా కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపినట్లు, టిడిపి నాయకురాలు అన్న అనిత యాదవ్ పేర్కొన్నారు ఉండవల్లి లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో, తిరుపతి నియోజకవర్గానికి చెందిన టిడిపి యువ నాయకురాలు అన్నా అనిత యాదవ్ తన భర్త నరేంద్ర దంపతులు మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మహిళల ప్రాధాన్యతకు సంబంధించి తెలియజేసిన విషయాలను ఆమె మీడియాకు తెలిపారు ఈ సందర్భంగా అన్న అనిత మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో స్త్రీల పాత్ర ఎప్పుడు అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం లాంటి కీలక అంశాలలో మహిళలకు ప్రాధాన్యతను కల్పించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నారన్నారు. రాష్ట్రంలో మహిళలకు కొన్ని ప్రత్యేక స్థానాలు కేటాయించడం జరిగిందని, ఆ స్థానాలలో కేవలం స్త్రీలకు మాత్రమే పోటీ చేసే అర్హత ఉంటుందని తెలియచేసారని అనితా తేలిపారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదన్న వి షయాన్ని దృష్టిలో ఉంచుకొని, మహిళలను రాజకీయంగ బలోపేతం చేసేందుకు, స్థానిక సంస్థాగత ఎన్నికలలో, 2029 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో అధిక స్థానాలలో స్త్రీలకే ప్రాధాన్యత కల్పించేలా, కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, అందుకుగాను మహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. కాగా అంతకుముందు అన్నా అనిత యాదవ్ కుమార్తె సిసిరా ఆద్వి ను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆత్మీయంగా హక్కున చేర్చుకొని, కుటుంబ యోగక్షేమాలు, మరియు అన్నా సంధ్య యాదవ్ ఆరోగ్య పరిస్థితి ని అడిగి కనుకున్నారు . అన్నా అనిత యాదవ్ మాట్లాడుతూ, మహిళలకు రాజకీయ రంగంలో ఇంతటి ప్రాధాన్యత కల్పించడం సంతోషంగా ఉందని తెలిపారు...

# సమగ్ర భూ రీ సర్వే (నక్ష) పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**▶▶ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.... ▶▶ వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని భవానికుంట తండాలో నక్ష సర్వేను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలన.... ▶▶ ఎంపిడిఓ కార్యాలయంలో నక్ష సర్వే పురోగతిని సమీక్షించిన కలెక్టర్**

**వర్ధన్నపేట, నేటిధాత్రి:** రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాల పరిష్కారం మరియు యాజమాన్య హక్కుల నమోదు కోసం చేపట్టిన సమగ్ర భూ రీ సర్వే (నక్ష) కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని భవానీకుంట





తండాలో వివిధ శాఖల అధికారులతో పాటు సర్వే బృందాల సహకారంతో జిల్లా కలెక్టర్ పంట పొలాల్లో నేరుగా పర్యటించారు.

ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న భూముల సరిహద్దులు, కొలతలు మరియు సంబంధిత రికార్డులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర భూ సర్వేలో భాగంగా జియో కోఆర్డినేట్లు, డ్రోన్ సర్వే మరియు మ్యాపింగ్ సాంకేతికతలను వినియోగించి భూముల హద్దులను ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో నక్ష సర్వే చేపట్టి భూముల హద్దులు, మ్యాపింగ్ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. సర్వేలో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది ఆయా భూములకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నక్ష సర్వేను సమర్థవంతంగా, వేగవంతంగా పూర్తి చేయడానికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ పరిధిలోని 10,240 ఎకరాల వ్యవసాయ భూమిలో 6,379 ఎకరాలకు రీ సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే మొత్తం 4,652 ఇండ్లకు గాను సర్వే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 158 బ్లాకులలో 102 బ్లాకుల్లో రీ సర్వే పూర్తయినట్లు తెలిపారు. మిగతా బ్లాకుల్లో కొనసాగుతున్న సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా భూముల కొలతల శాఖ అధికారి శ్రీనివాసులు, ఆర్డీవో సుమ, తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మూడు సంవత్సరాలు నిండిన పిల్లల్ని అంగన్వాడీ లో చేర్పించండి...

**▶▶ అంగన్వాడీ టీచర్ విక్టోరియా**

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కాకతీయ కాలనీ వన్ సెంటర్ అంగన్వాడి టీచర్ విక్టోరియా అన్నారు. శనివారం అంగన్వాడి కేంద్రంలో సీబీ ఈవెంట్ లో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం, అక్షరాభ్యానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ సంధ్యారాణి పాల్గొన్నట్లు టీచర్ విక్టోరియా తెలిపారు. ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు బాలామృతంతో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి నెల పిల్లల హైట్, వెయిట్ చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు , అంగన్వాడి ఆయా తిరుపతమ్మ పాల్గొన్నారు.



# జిల్లాలో గ్యాస్, పెట్రోల్ డీజిల్ సమృద్ధిగా నిల్వలు

**▶▶ గ్యాస్, పెట్రోల్, డీజిల్ పై పటిష్ట పర్యవేక్షణ... ▶▶ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లాలో గ్యాస్, పెట్రోల్ డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఎస్పి సంకీర్త్ తో కలిసి జిల్లా ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్, పెట్రోల్, డీజిల్ పై పటిష్ట పర్యవేక్షణ కొనసాగాలని ఆదేశించారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం లక్షా 20 వేల మంది గ్యాస్ వినియోగిస్తున్నారని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులకు యధావిధిగా గ్యాస్ సరఫరా జరుగుతుందని, ఆయా శాఖల అధికారులు. పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పెట్రోల్, డీజిల్ అత్యవసర సేవలకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల్లో డిటీలు, ఎస్ ఐ.లు పర్యవేక్షణ చేస్తున్నారని, వాహనాలు తనిఖీ చేసి కేసులు నమోదు చేయాలని ఆర్టిఓ కు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల బుకింగ్ సైకిల్ అమలులో ఉందని, బుకింగ్ క్రమం ప్రకారమే సిలిండర్ సరఫరా జరుగుతోందని తెలిపారు. సిలిండర్ డెలివరీ సమయంలో ఓటిపి విధానం తప్పనిసరిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల అమాంతం బుకింగ్‌లు పెరగడం వల్ల డిమాండ్



అధికమవుతోందని గుర్తించిన కమిటీ, ప్రజలు అవసరానికి మించి బుకింగ్ చేయకుండా, నిల్వలు చేయకుండా ఉండాలని సూచించారు. పాఠశాలలు, హాస్టళ్లలో ఎల్పీజీ వినియోగంపై వెల్ఫేర్ అధికారి, డీఈఓ పర్యవేక్షణ చేయాలని, వార్డెన్లు, హెడ్‌మాస్టర్లు సరైన వినియోగం చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా కొరత ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు కూడా సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. బ్లాక్ మార్కెటింగ్, అనధికార రీఫిల్లింగ్ సెంటర్లు, అక్రమ నిల్వలు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్యాస్, పెట్రోల్, డిజిల్ నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ, పోలీస్ శాఖతో కట్టుదిట్టమైన అమలు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగించడం, మళ్లింపు, నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి మొత్తం 19 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. హోటళ్లు, ధాబాలలో అక్రమంగా వినియోగిస్తున్న సిలిండర్లను స్వాధీనం చేసుకుని, సంబంధితులపై నిత్యావసర వస్తువులు చట్టం 1955 సెక్షన్ 6ఏ కింద కేసులు నమోదు చేశామన్నారు. కమిటీ కఠినంగా వ్యవహరించాలని నిరంతర తనిఖీలు, అప్రమత్తత ప ద్వారా అక్రమాలను పూర్తిగా అరికట్టాలని సూచించారు. అధికారులు పారదర్శక సరఫరా, సమర్థవంతమైన పర్యవేక్షణ, సమయానుకూల నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఎస్పి సంకీర్త్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ డీలర్లు తో సమావేశం నిర్వహించామని తెలిపారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలు నమ్మి ఆందోళన చెందొద్దని సూచించారు. జిల్లాలో సరిపడా నిల్వలు ఉన్నాయని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. అసత్య ప్రచారాలపై పర్యవేక్షణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి రద్దీ లేకుండా పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడోన్లు వద్ద పటిష్ట నిఘా. కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ డీఈఓ రాజేందర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సంక్షేమ శాఖల అధికారులు, హెచ్పీసీఎల్ సేల్స్ ఆఫీసర్ అమర్త్యదాస్ తదితరులు పాల్గొన్నారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




ఆరోగ్య ధాత్రి

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# సత్తువ పిండి



మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ౌ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ౌ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, క్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# దళితులపై దాడులు చేస్తే సాహించం



- డాక్టర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్
- దళితులపై జరిగిన దాడి రాజ్యాంగం పై జరిగిన దాడే
- దళితులపై జరుగుతున్న దాడులను మందకృష్ణ మాదిగ ఖండన
- దళితుల ఆత్మగౌరవ నిరసన షాబాద్ ర్యాలీకి మందకృష్ణ రాక

చేవెళ్ళ,నేటిధాత్రి :
షాబాద్ లో దళిత జర్నలిస్టుల మీద వరుసదాడుల నేపత్యంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం (ఎంజేఎఫ్ )నియోజకవర్గం కన్వీనర్ మహేష్ ఆశిగారి మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శంకర్ రావుమాదిగ , ఎమ్మార్పిఎస్జి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగళ్ల ప్రవీణ్ మాదిగ జర్నలిస్టు శేఖర్ శివగళ్ల మాదిగ , ఆధ్వర్యంలో పద్మశ్రీ గ్రహిత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ను శనివారం నగరంలోని ఆయన నివాసంలో మందక్రిష్ణ మాదిగను కలిశారు. అనంతరం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై, దళితులపై జరుగుతున్న వరుస దాడులపై మందకృష్ణ మాదిగ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ...
ఇటీవల రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దళిత జర్నలిస్టులపై, దళితులపై జరిగిన దాడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిని రాజ్యాంగం పై జరిగిన దాడిగానే చూస్తామని డాక్టర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.
దళిత జర్నలిస్టులపై దాడి జరిపిన వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వ్యక్తులపై నేటికీ కేసు నమోదు చేసి రిమాండ్ చేయకపోవడం దళితులను అవమానించడమేనని మండిపడ్డారు. ఎంజేఎఫ్ నేతృత్వంలో త్వరలో షాబాద్ లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో దళితులు ఆత్మగౌరవ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ శేఖర్ శివగల్ల మాదిగ, తాళ్లపల్లి మల్లేష్ మాదిగ, అడ్వకేట్ ప్రభాకర్, షాబాద్ మండల బిజెపి యువ నాయకుడు విక్రమ్ రెడ్డి, ఎం జె ఎఫ్ శంకర్పల్లి మండలం కన్వీనర్ సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనామా ఫైళ్ల పరిష్కారానికి వేగం పెంచాలి

## సాదా బైనామా ఫైళ్ల పరిష్కారానికి వేగం పెంచాలి

నర్సంపేట/వరంగల్,నేటిధాత్రి:
జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా ఫైళ్లు, ఇతర రెవెన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలు, ముఖ్యంగా సాదా బైనామా సంబంధిత ఫైళ్ల పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమయానుకూలంగా సేవలు అందించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి, వరంగల్,నర్సంపేట ఆర్డీవోలు సుమ,ఉమారాణి, సంబంధిత మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



# మారనున్న ఆస్కార్ వేడుకల వేదిక



- 2029 నుంచి పీకాక్ థియేటర్‌లో నిర్వహణ
- డాల్బీ థియేటర్ యుగానికి 2028తో ముగింపు

లాస్ ఏంజిల్స్, నేటిధాత్రి:
ప్రపంచ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అకాడమీ అవార్డ్స్ (ఆస్కార్) వేడుకలు చారిత్రాత్మక మార్పుకు సిద్ధమవుతున్నాయి. దశాబ్దాలుగా హాలీవుడ్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా జరుగుతున్న ఈ వేడుకలు, 2029 నుంచి లాస్ ఏంజిల్స్ డౌన్‌టౌన్‌లోని పీకాక్ థియేటర్‌కు మారనున్నాయి.
అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ప్రకటించిన వివరాల ప్రకారం, 2029 నుంచి 2039 వరకు పదేళ్ల పాటు ఆస్కార్ వేడుకలు ఎల్‌ఏ లైవ్ కాంప్లెక్స్‌లోని పీకాక్ థియేటర్‌లో జరగనున్నాయి. ఇందుకోసం ప్రముఖ వినోద సంస్థతో అకాడమీ ఒప్పందం కుదుర్చుకుంది.
2001 నుంచి ఆస్కార్ వేడుకలకు ఆతిథ్యం ఇస్తున్న హాలీవుడ్ బౌలేవార్డ్‌లోని డాల్బీ థియేటర్ యుగం, 2028లో జరిగే 100వ వార్షికోత్సవ వేడుకలతో ముగియనుంది. అప్పటివరకు ఈ వేడుకలు ఏబీసీ ఛానల్‌లోనే ప్రసారమవుతాయి.
అయితే, 2029 నుంచి 2033 వరకు జరిగే ఆస్కార్ వేడుకల ప్రసార హక్కులను యూట్యూబ్ దక్కించుకోవడం విశేషం. దీంతో రెడ్ కార్పెట్, తెరవెనుక విశేషాలు, ప్రధాన అవార్డు కార్యక్రమం వంటి అంశాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినిమా అభిమానులుయూట్యూబ్ ద్వారా ఉచితంగా వీక్షించే అవకాశం లభించనుంది.
అత్యాధునిక సాంకేతిక వసతులు కలిగిన కొత్త వేదికపై ఆస్కార్ వేడుకలు నిర్వహించడం ద్వారా, ప్రపంచవ్యాప్తంగా సినిమా అభిమానులకు మరింత సమీపంగా ఈ వేడుకలను తీసుకెళ్లగలమని అకాడమీ ప్రతినిధులు పేర్కొన్నారు.

# బెట్టింగ్ ఊబిలో పడొద్దు..

## బతుకును ఛిద్రం చేసుకోవద్దు

- ఐపీఎల్ ప్రారంభంతో యువతకు సీపీ సజ్జనార్ హెచ్చరిక
- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌పై కఠిన నిఘా




హైదరాబాద్, నేటిధాత్రి:
ఐపీఎల్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో, క్రికెట్‌ను కేవలం క్రీడగా మాత్రమే ఆస్వాదించాలని, బెట్టింగ్ అనే ప్రమాదకర అలవాటులో పడిపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ యువతకు విజ్ఞప్తి చేశారు.
ట్విట్టర్ (ఎక్స్) వేదికగా విడుదల చేసిన వీడియో సందేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం వందలాది బెట్టింగ్ యాప్‌లను నిషేధించినప్పటికీ, ఇప్పుడు టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ఈ అక్రమ దందా కొత్త రూపంలో కొనసాగుతోందని హెచ్చరించారు.
"కేవలం డబ్బు కోసం ఇటువంటి ప్రమాదకర యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఆన్‌లైన్ మాత్రమే కాదు, ఫామ్‌హౌస్‌లు, రహస్య ప్రాంతాల్లో సాగే ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లపై కూడా మా ప్రత్యేక నిఘా ఉంటుంది" అని సజ్జనార్ స్పష్టం చేశారు. బెట్టింగ్ వల్ల అప్పుల పాలై కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు వస్తాయని, యువత తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకోవద్దని ఆయన సూచించారు. ఎవరైనా తమ పరిసరాల్లో బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిసినా, వెంటనే డయల్ 100 లేదా వాట్సాప్ నంబర్ 94906 16555కు సమాచారం అందించాలని కోరారు.

### ఐపీఎల్ జోష్.. బెట్టింగ్ ముప్పు

క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్-2026 సీజన్ శనివారం ప్రారంభమైంది. తొలి మ్యాచ్ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా రాత్రి 7.30 గంటలకు జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో తలపడనుంది.
ఈ సీజన్ మే 31 వరకు కొనసాగనుండగా, మొత్తం 10 జట్లు, 74 మ్యాచ్‌లు ఈ లీగ్‌లో భాగం కానున్నాయి. అయితే, ఐపీఎల్ అంటే కేవలం వినోదం మాత్రమే కాకుండా, భారీ స్థాయిలో ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ బెట్టింగ్ కూడా జరుగుతుందన్నది ఆందోళన కలిగించే అంశం.
ప్రత్యేకంగా అమాయక యువతను లక్ష్యంగా చేసుకుని కోట్ల రూపాయలు దండుకుంటున్న ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సజ్జనార్ హెచ్చరించారు.
"క్రికెట్‌ను క్రీడగా మాత్రమే చూడండి.. బెట్టింగ్‌కు దూరంగా ఉండండి" అని ఆయన పిలుపునిచ్చారు.

# ట్రంప్‌ను నిలువరించేదెవరు?



డెస్క్, నేటిధాత్రి:
పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలు ఆరేలా లేవు. పరస్పర దాడులతో మరింత ఉద్రిక్తంగా మారుతోంది. దీంతో ప్రపంచ దేశాలు ఏమీ చేయలేని దుస్థితిలో ఉండిపోయాయి. అమెరికాను నిలువరించే పరిస్థితి ఏ దేశానికి లేకుండా పోయింది. సుంకాలు విధించినా చైనా, భారత్ లాంటి దేశాలు సైతం కిమ్మనకుండా మిన్నకుండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పుడు చమురు సంక్షోభం నేపథ్యంలోనూ అమెరికాను కట్టడిచేయగల శక్తి ఎవరికీ లేకుండా పోయింది. ట్రంప్ కూడా ఆయుధ బలంతో రెచ్చిపోతున్నాడు. ఇది ప్రపంచ వినాశనానికి కంకణం కట్టుకున్నట్ఉగా ఉంది. ఇంతటితోనే ఇది ఆగుతుందనుకోవడానికి లేదు. ఇక భూతలదాడులు జరిగితే నష్టం మరింత తీవ్రంగా ఉంటుంది. ఇరాన్‌లో భూతల దాడులకు అమెరికా సన్నద్ధమవుతుందంటూ వస్తున్న వార్తలు ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఈ దాడులను అడ్డుకొనేందుకు ఇరాన్ కూడా సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అందులోభాగంగా 10 లక్షల మందికి పైగా సైన్యాన్ని సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. సైనికాధికారులను ఉటంకిస్తూ ఆ దేశ మీడియా ఈ విషయాన్ని ఇప్పటికే వెల్లడించింది. ఓ వైపు చర్చలు కొనసాగుతున్నాయంటూనే.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పశ్చిమాసియాలో తన సైనిక ఉనికిని విస్తరిస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో తీవ్ర సంక్షోభం నెలకొన్నా పట్టించు కోవడం లేదు. ఆర్థికంగా దెబ్బతింటున్న పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే బసిజ్ ఫోర్స్, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ తో సహా అనేక విభాగాలు తక్షణమే కదనరంగంలోకి వచ్చేవిధంగా దళాలను బలోపేతం చేస్తున్నట్లు ఇరాన్ సైనిక వర్గాలు పేర్కొన్నాయి. ఇరాన్ నేలపై అమెరికా సైన్యం అడుగుపెడితే.. వారికి నరకం చూపించేందుకు తమ యోధులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించాయి. స్వచ్ఛందంగా సైన్యంలో చేరతామని బసిజ్ ఫోర్స్, ఐఆర్‌జీసీలకు యువకుల నుంచి పెద్దఎత్తున అభ్యర్థన లు వస్తున్నట్లు వెల్లడించాయి. ఇదిలాఉండగా.. ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో యుద్ధంలో పాల్గొనేందుకు అర్హత వయసును కూడా ఇరాన్ తగ్గించినట్లు తెలుస్తోంది. 12 ఏళ్ల పిల్లలను సైతం యుద్ధంలో పాల్గొనేందుకు అనుమతివ్వాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీనికి 'ఫర్ ఇరాన్' అని పేరు పెట్టినట్లు వెల్లడించాయి. పెట్రోలింగ్, చెక్ పాయింట్ల దగ్గర వీరిని ఉంచనున్నారు. ఇదిలాఉండగా.. ఇరాన్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ సైనిక కొరతను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అవసరమైన దానికంటే 12వేల మంది తగ్గినట్లు సైనికాధికారులు ప్రభుత్వానికి వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ కొరత కారణంగా ఐడీఎఫ్ కూలిపోయే ప్రమాదం ఉందని.. ఆ సంస్థ చీఫ్ ఆఫ్ స్టాఫ్, లెఫ్టినెంట్ జనరల్ ఐయాల్ జమీర్ ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. దీనికి సంబంధించి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో సహా ఇతర ఉన్నతాధికారులకు కూడా ఆయన లేఖ రాశారు. ఇకపోతే హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ సాగిస్తున్న దిగ్బంధనంతో నౌకాయానం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. చాలా దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభానికి ఇది కారణమైంది. ఇప్పుడు మరో జలసంధికి ముప్పు ముంచుకొచ్చింది. తమ ఖర్గ్ దీవిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తే బాబ్ అల్ మాండెబ్ జలసంధిని అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించడమే ఇందుకు కారణం. ఆ నౌకామార్గమూ మూసుకుపోతే ప్రపంచానికి మరిన్ని కష్టాలు తప్పవంటున్నారు. అరేబియా ద్వీపకల్పానికి పశ్చిమాన మరో జలమార్గమే బాబ్ అల్ మాండెబ్ జలసంధి. అరబిక్ భాషలో బాబ్ అల్ మాండెబ్ అంటే 'కన్నీటి ద్వారం' లేదా 'విషాద ద్వారం' అని అర్థం. అక్కడ ప్రతికూల పరిస్థితుల కారణంగా అనేక నౌకలు ప్రమాదానికి లోనయ్యాయి. అందువల్లే ఈ మార్గానికి ఆ పేరు వచ్చింది. 1869లో సూయజ్ కాలువను తెరిచాక మాండెబ్ జలసంధికి ప్రాముఖ్యత పెరిగింది. ఇది మధ్యధరా సముద్రం, హిందుమహాసముద్రానికి మధ్య కీలక లంకెగా మారింది. మాండెబ్ జలసంధికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఇది యెమన్, జిబౌటి మధ్య ఉంది. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తోంది. సూయెజ్ కాలువ దిశగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్లకు ఇది కీలక నడవాగా మారింది. ఎర్ర సముద్రానికి, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌కు మధ్య ద్వారంలా వ్యవహరిస్తోంది. దీని వెడల్పు 30 మీటర్లు మాత్రమే.ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా మధ్య ప్రయాణించే నౌకల మధ్య మాండెబ్ జలసంధి ఒక గేట్‌వేలా పనిచేస్తోంది. నిత్యం ఈ మార్గంలో 45 లక్షల బ్యారెళ్ల చమురు రవాణా అవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యం లో 10-12 శాతం దీని గుండానే పయనిస్తోంది. ప్రధానమైన మార్కెట్ల మధ్య ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ), తయారీ వస్తువులు, ఆహార పదార్థాలు ఈ మార్గంలోనే రవాణా అవుతున్నాయి. ఏటా రూ.93.95 లక్షల కోట్ల విలువైన సరకులు మాండెబ్ జలసంధి గుండా రవాణా అవుతున్నట్లు అంచనా. తన అజమాయిషీ లో పనిచేసే హూతీలను ఇప్పటికే మాండెబ్ మార్గంలో ఇరాన్ మోహరించింది. యెమెన్‌లోని ఈ ముఠా.. ఎర్ర సముద్ర తీరంలోని కొన్ని భాగాలను నియంత్రిస్తోంది. సముద్రంలోని లక్ష్యాలపై దాడి చేసే సామర్థ్యం ఈ ముఠాకు ఉంది. 2023 అక్టోబరు 7న గాజా యుద్ధం చెలరేగాక.. పాలస్తీనావాసులకు సంఘీభావంగా హూతీలు రంగంలోకి దిగారు. ఇరాన్, చైనాలు అందించిన డ్రోన్లు, నౌకా విధ్వంసక క్షిపణులు, విస్ఫోటక బోట్లతో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకున్నాయి. దీంతో ప్రధాన నౌకాయాన కంపెనీలు వేరే మార్గంలో పయనించాల్సి వచ్చింది. 2 నెలల కాలంలో 134 నౌకలపై దాడి చేశారు. ఫలితంగా ఎర్ర సముద్ర వర్తక నడవాలో అంతర్జాతీయ వాణిజ్యం 60 శాతానికిపైగా తగ్గింది. ఇందులో చాలావరకూ పశ్చిమ దేశాలతో ముడిపడినవే. నాలుగు నౌకలు మునిగిపోయాయి. మాండెబ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధిస్తే సరకు రవాణా నౌకలు ఆఫ్రికాలోని దక్షిణ భాగం నుంచి పయనించాల్సి వస్తుంది. దీనివల్ల ప్రయాణ సమయంతోపాటు ఖర్చులూ పెరుగుతాయి. ఇది అంతిమంగా చమురు ధరల పెరుగుదలకు, ఇంధన మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీయవచ్చు. అయితే ఈ జలసంధి దిగ్బంధనానికి ప్రయత్నిస్తే అమెరికా గట్టిగా ప్రతిఘటించవచ్చు. మాండెబ్ జలసంధిలో జిబౌటి వైపున అగ్రరాజ్యానికి భారీ సైనిక స్థావరం ఉంది.

# గోదావరిలోకి దూకి తల్లీబిడ్డల ఆత్మహత్యాయత్నం

## వెంటనే నదిలోకి దిగి కాపాడిన మత్స్యకారులు



భద్రాచలం, నేటిధాత్రి:
భద్రాచలం గోదావరి వంతెనపై శనివారం మధ్యాహ్నం తీవ్ర కలకలం రేగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఓ మహిళ తన చిన్నారితో కలిసి గోదావరిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అయితే, అప్రమత్తమైన స్థానిక మత్స్యకారులు వెంటనే స్పందించి తల్లీబిడ్డలను కాపాడారు.
స్థానికుల కథనం ప్రకారం, పాల్వంచకు చెందిన ఆ మహిళ శనివారం మధ్యాహ్నం తన చిన్నారితో కలిసి భద్రాచలం గోదావరి వంతెన వద్దకు చేరుకుంది. అనంతరం ఒక్కసారిగా చిన్నారితో సహా నదిలోకి దూకింది. ఈ దృశ్యాన్ని గమనించిన ప్రయాణికులు, స్థానికులు ఒక్కసారిగా కేకలు వేయడంతో అక్కడే ఉన్న మత్స్యకారులు వెంటనే నదిలోకి దిగి వారిని రక్షించారు.
క్షేమంగా బయటకు తీసుకొచ్చిన తల్లీబిడ్డలను వెంటనే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం వారిద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.
అయితే, ఈ ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మంటలు చెలరేగి కారు దగ్ధం



- ఇంజిన్‌లో మంటలు గమనించి బయటపడిన యజమాని
- బీబీనగర్ మండలంలో ఘటన

యాదాద్రి భువనగిరి, నేటిధాత్రి:
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలో శనివారం ఓ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. అయితే, డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రాణాపాయం తప్పింది.
జైన్ కంపెనీ సమీపంలోని కేపాల్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్న కారు ఇంజిన్ భాగం నుంచి ఒక్కసారిగా మంటలు రావడాన్ని యజమాని గమనించాడు. వెంటనే వాహనాన్ని ఆపి అందులో నుంచి బయటకు దిగడంతో ప్రమాదం తప్పింది.



సమాచారం అందుకున్న స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అయితే, మంటలు వేగంగా వ్యాపించడంతో కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనకు సంబంధించి అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉంది.



# సమగ్ర భూ రీ సర్వే (నక్ష) పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని భవానికుంట తండాలో నక్ష సర్వేను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలన
- ఎంపిడిఓ కార్యాలయంలో నక్ష సర్వే పురోగతిని సమీక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వర్ధన్నపేట,నేటిధాత్రి:
రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాల పరిష్కారం మరియు యాజమాన్య హక్కుల నమోదు కోసం చేపట్టిన సమగ్ర భూ రీ సర్వే (నక్ష) కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని భవానీకుంట తండాలో వివిధ శాఖల అధికారులతో పాటు సర్వే బృందాల సహకారంతో జిల్లా కలెక్టర్ పంట పొలాల్లో నేరుగా పర్యటించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న భూముల సరిహద్దులు, కొలతలు మరియు సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర భూ సర్వేలో భాగంగా జియో కోఆర్డినేట్లు, డ్రోన్ సర్వే మరియు మ్యాపింగ్ సాంకేతికతలను వినియోగించి భూముల హద్దులను ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో నక్ష సర్వే చేపట్టి భూముల హద్దులు, మ్యాపింగ్ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. సర్వేలో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది ఆయా భూములకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నక్ష సర్వేను సమర్థవంతంగా, వేగవంతంగా పూర్తి చేయడానికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ పరిధిలోని 10,240 ఎకరాల వ్యవసాయ భూమిలో 6,379 ఎకరాలకు రీ సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే మొత్తం 4,652 ఇండ్లకు గాను సర్వే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 158 బ్లాకులలో 102 బ్లాకుల్లో రీ సర్వే పూర్తయినట్లు తెలిపారు. మిగతా బ్లాకుల్లో కొనసాగుతున్న సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా భూముల కొలతల శాఖ అధికారి శ్రీనివాసులు, ఆర్డీవో సుమ, తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో ఇద్దరు ఉద్యోగుల మృతి

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ స్థాయి వ్యవసాయ పరిశోధన, విద్యా నిర్వహణ సంస్థలో వరుసగా గుండెపోటు మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం వారం రోజుల వ్యవధిలో ఇద్దరు ఉద్యోగులు మరణించడం సంస్థలో విషాదఛాయలు అలుముకునేలా చేసింది.
తాజాగా శుక్రవారం రాత్రి అనిల్ కుమార్ అనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి గుండెపోటుతో మృతి చెందినట్లు సమాచారం. బిహార్‌కు చెందిన అనిల్ కుమార్ శిక్షణ నిమిత్తం హైదరాబాద్‌లోని సంస్థకు వచ్చాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఆకస్మికంగా ఛాతిలో నొప్పి అంటూ కుప్పకూలిన ఆయనకు చికిత్స అందించేలోపే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది.
గత ఆదివారం కూడా ఇదే తరహా ఘటన
ఇదే సంస్థలో గత ఆదివారం కూడా విషాదం చోటుచేసుకుంది. సైంటిస్ట్ దామోదర్ రాత్రి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటుకు గురై మృతి చెందారు.
వారం రోజుల్లోనే ఇద్దరు ఉద్యోగులు గుండెపోటుతో మృతి చెందడంతో సిబ్బంది తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
వరుస మరణాల నేపథ్యంలో ఆరోగ్యపరమైన ఒత్తిడి, పని భారాలు, వైద్య సదుపాయాల అందుబాటు వంటి అంశాలపై చర్చ మొదలైంది. ఈ ఘటనలపై సంస్థ యాజమాన్యం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సిబ్బంది అభిప్రాయపడుతున్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999